# భం గురువాణి

15 జనవరి, 2026 సంచిక-250




## కులతత్వాన్ని ఎవరు అరికట్టాలి

దేవుడు మానవున్ని సృష్టించాడు, మానవుడు కులాన్ని సృష్టించాడు. అలాగే మన భారతదేశంలో మనుష్యులలో కులమదం, కులతత్వం పేరుకుపోయినాయి. అప్పుడప్పుడు మన శిష్య భక్తాదులను అడుగుతుంటాను! ఏమప్ప పిల్లల ఈడు జోడు సరిపోయింది కదా, వాళ్లకు పెళ్లి చేయకూడదా, అని అడిగితే అయ్యో మా కులం ఏమి స్వామి, వాళ్ళ కులం ఏమి స్వామి. మాది పెద్ద కులం వాళ్లది చిన్న కులం, ఎలా చేస్తాం స్వామి పెళ్లి అని అంటారు.

ఇంకా కొంతమంది ఏమయ్యా పిల్లల కులం ఒకటే కదా పెళ్లి చేసుకోకూడదా అంటే అయ్యో ఎక్కడ స్వామి మా గోత్రం ఏమి వాళ్ల గోత్రం ఏమి? వాళ్ళు ఎక్కడ మేమెక్కడ అంటారు. చూడండి పెళ్లి చేయాలంటే ఒక్క హిందూ సమాజంలోనే కులాలు కలిసి రావాలి, గుణాలు కలిసి రావాలి, గోత్రాలు కలిసి రావాలి, ఇచ్చుపుచ్చుకునేది కలిసి రావాలి, ఏమేమో కలిసి రావాలి. అన్ని విషయాలు కలిసిన తర్వాత పెళ్లి జరుగుతుంది. ఈ భావన హిందూ సమాజంలో ఒక పునాదిగా పడిపోయింది. మరి ఈ కులతత్వాన్ని కులమదాన్ని ఎవరు అరికట్టాలి? ఈ కులతత్వాన్ని అరికట్టడం ఆధ్యాత్మిక గురువుల చేతనే సాధ్యమవుతుంది.

ఆధ్యాత్మిక గురువులు వారి ఉపన్యాసాలలో ఈ కులతత్వం గురించి వివరించి చెప్పాలి. అలా చెప్పి మనుష్యుల మనసుల నుండి ఈ కులతత్వాన్ని పారద్రోలాలి. అయితే చాలామంది గురువులు ఉపన్యసిస్తారు కానీ ఆచరణలో చూపించడం లేదు.

" ఎల్లలోకం ఒక్క ఇల్లే వర్ణభేదములెల్ల కల్లే,
మంచి చెడులు మనుజులందున యెంచి చూడగా రెండే కులములు.
మంచి అన్నది మాల అయితే మాలనే యగుదు నేను"

గురజాడ అప్పారావు గారు చెప్పిన మాటలు ఇవి. మంచి అన్నది మాల అని అనిపిస్తే నేను మాలోడు అయ్యేదానికి సిద్ధంగా ఉన్నాను అంటారు గురజాడ అప్పారావు గారు. కనుక మంచి చెడు అనే రెండు కులాలు ఉన్నాయి అని మనుషులందరూ తెలుసుకోవాలి. కనుక శిష్య భక్తాదులారా మీరందరూ కూడా కులమత భేదాలను వదిలి కులతత్వాన్ని కులమదాన్ని దూరంగా పెట్టి అందరూ కలసి మెలసి ఆధ్యాత్మిక మార్గంలో ముందడుగు వేయగలరని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నాను.

The God created human beings, humans created caste divisions, which have deeply rooted themselves in Indian society. Even today, marriages are often restricted by caste and lineage, reflecting strong caste-based thinking. The responsibility to eliminate this mindset lies mainly with spiritual leaders, The message recalls Gurazada Apparao's famous words, which state that the world is one family, caste distinctions are illusions, and that humanity is divided only into two real categories—good and bad. True worth lies in character, not birth. "Sree Swamiji blesses and encourages all devotees to renounce caste and religious differences, refrain from caste-based pride and discrimination, and move forward together in unity on the path of spirituality."